ప్రజాశక్తి
మంగళవారం 3 సెప్టెంబర్ 2024 5
శ్రీ సత్యసాయి





అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చేతన్

మినీ గోకులం.. స్పందన నామమాత్రం ..!

◆కొన్ని చోట్ల ఎక్కువ.. మరికొన్ని చోట్ల తక్కువ డిమాండ్..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వ్యవసాయంతోపాటు అనుబంధ రంగాలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద మినీ గోకులాల నిర్మాణానికి ప్రోత్సహకాలు అందిస్తోంది. వీటి నిర్మాణానికి అనేక చోట్ల పెద్దఎత్తున డిమాండ్ ఉండగా, మరికొన్ని చోట్ల మాత్రం మంజూరైన వరకు కూడా దరఖాస్తులు చేసుకున్న వారి సంఖ్య తక్కువగా ఉండటం గమనార్హం. అది కూడా ఆర్థిక శాఖ మంత్రి సొంత నియోజకవర్గమైన ఉరవకొండలో వీటి కోసం దరఖాస్తులు తక్కువగా ఉన్నాయి. అదే విధంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోనూ డిమాండ్ తక్కువగా ఉన్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం మినీ గోకులాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 90, 70 శాతం సబ్సిడీతో గోకులాల నిర్మాణానికి మంజూరు చేసింది. పాడి పశువుల షెడ్డు 90 శాతం సబ్సిడీతో ఇచ్చారు. మూడు కేటగిరీల్లో సబ్సిడీని ఇవ్వనున్నారు. రెండు పశువులున్న వాటికి రూ.1.15 లక్షలు యూనిట్ విలువ. రూ.1.03 లక్షలు సబ్సిడీ ఇవ్వనున్నారు. రూ.11,500 లబ్ధిదారుడు చెల్లించాలి. నాలుగు పశువులున్న వాటికి రూ.1.85 లక్షలు, రూ18,500 లబ్ధిదారుడు చెల్లించాలి. ఆరు పశువులున్న వాటికి రూ.2.30 లక్షలు యూనిట్ విలువ ఇందులో రూ.2.07 లక్షలు సబ్సిడీ ఇస్తారు. గొర్రెలకు అవుతే 70 శాతం సబ్సిడీ ఇవ్వనున్నారు. దీని ప్రకారం 20 జీవాలకు రూ.1.30 యూనిట్ విలువ. రూ.91 వేలు సబ్సిడీ విలువ. 50 జీవాలకు రూ.2.30 లక్షలు యూనిట్ విలువ రూ.1.61 సబ్సిడీ, రూ.69 వేలు లబ్ధిదారుడు చెల్లించాలి. అదే 100 కోళ్ల షెడ్డు రూ.87 వేలు యూనిట్ విలువ రూ.60900 సబ్సిడీ లబ్ధిదారి వాట రూ.26100 చెల్లించాల్సి ఉంటుంది. 200 కోళ్ల ఉన్న యూనిట్ అయితే రూ.1.32 లక్షలు విలువ కాగా రూ.92400 సబ్సిడీ కాగా రూ.9600 లబ్ధిదారుని వాటాగా చెల్లించాల్సి ఉంది.

ఆ రెండు చోట్ల దరఖాస్తులు తక్కువ

అనంతపురం జిల్లా మొత్తంగా 1475 యూనిట్లు మంజూరవగా 1832 మంది దరఖాస్తు చేసుకున్నారు. నియోజకవర్గాల వారీగా చూసినప్పుడు ఉరవకొండ నియోజకవర్గంలో బెళుగుప్ప మండలానికి 48 యూనిట్లు మంజూరవగా ఐదు దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. కూడేరు మండలంలో 48కిగానూ ఆరు దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. విడపనకల్లుకు 11 దరఖాస్తులు, ఉరవకొండకు 31 దరఖాస్తులొచ్చాయి. వజ్రకరువూరులో మాత్రం



48కిగానూ 67 వచ్చాయి. నియోజకవర్గంలో 238 యూనిట్లకుగా దరఖాస్తు చేసుకున్నవి 120 వచ్చాయి. శెట్టూరులో 47 యూనిట్లకుగానూ 25 దరఖాస్తులొచ్చాయి. కుందుర్పిలో 48కిగానూ 29 దరఖాస్తులొచ్చాయి. కంబదూరు 47కిగానూ 15 దరఖాస్తులొచ్చాయి. గుంతకల్లులో 47కిగానూ 21 దరఖాస్తులొచ్చాయి. తక్కిన మండలాల్లో మంజూరైన యూనిట్లకు దరఖాస్తులొచ్చాయి.

అర్జీలకు సత్వర పరిష్కారం

కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సమస్యల పరిష్కారం కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల ఇబ్బందులను గుర్తించి వారిచ్చే ఆర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని కలెక్టర్ టిఎస్.చేతన్ తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా డిఆర్ఒ కొండయ్య, పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డితో కలిసి వివిధ సమస్యలపై ప్రజల నుంచి 243 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుని సమస్యను పరిశీలించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రోజు జిల్లాలో ఎంత ఇసుక అమ్ముతున్నారన్న వివరాలను ప్రతిరోజూ తనకు అందించాలని మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉద్యానవన హబ్బుగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా అభివద్ధికి ఉపయోగపడే పనులను విజన్ డాక్యుమెంట్‌లో రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, డ్వామా పీడీ విజయప్రసాద్, పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మావతి, సిపిఒ విజయ్ కుమార్, డిపిఒ విజయ్ కుమార్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నేడు ధర్మవరంలో జాబ్‌మేళా

నిరుద్యోగ యువతీ యువకులు మంగళవారం నాడు ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్, పెనుకొండలోని డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్య అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. నైపుణ్య అభివద్ధి సంస్థ సిడాఫ్ ఆధ్వర్యంలో జరిగే జాబ్ మేళా గోడ పత్రికలను సోమవారం కలెక్టరేట్లో విడుదల చేశారు. పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, బి ఫార్మసీ, నర్సింగ్, డిగ్రీ, బీటెక్, పీజీ చదివిన 18- 30 ఏళ్ల వయసు అభ్యర్థులు జాబ్‌మేళాలో పాల్గొనవచ్చన్నారు. రెండు పాస్ ఫొటోలతో పాటు విద్య అర్హత ధ్రువపత్రాలతో ఉదయం 10 గంటలకు హాజరు కావాలన్నారు. ఉద్యోగ స్థాయిని బట్టి వేతనాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కొండయ్య, నైపుణ్య అభివద్ధి అధికారి ఖయ్యూం, ఆర్డీవో భాగ్యరేఖ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం నా బాధ్యత

ప్రొటోకాల్‌ను ఎక్కడా తప్పలేదు - మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్


విలేకరులతో మాట్లాడుతున్న పల్లె

పుట్టపర్తి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జిగా ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం తన బాధ్యత అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కొన్ని మీడియాల్లో ఎమ్మెల్యే సింధూర రెడ్డి డమ్మీ అని, పల్లె రఘునాథ్ రెడ్డిదే నియోజకవర్గంలో హల్‌చల్ అంటూ పేర్కొనడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. సింధూర రెడ్డి రాజకీయాలకు కొత్త అని, ఈ సమయంలో ఆమెకు కొన్ని సలహాలు ఇవ్వడం తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. సింధూర రెడ్డి తన కోడలు అయినా ఎమ్మెల్యేగా ఆమెను గౌరవించడం తన బాధ్యత అన్నారు. తాను అన్ని పదవులూ అనుభవించానని, అయినా ప్రజా సేవ చేయాలన్న ఉద్దేశంతోనే నియోజకవర్గంలో ఎక్కడ ఎవరికి కష్టం వచ్చినా బాధితులను ఆదుకునే చర్యలు చేపడుతున్నానని తెలియజేశారు. సింధూర రెడ్డి ఉన్నత విద్యను అభ్యసించిన విద్యావంతురాలన్నారు. ఆమె రాజకీయాల్లో రాణించడానికి తాను సహకారం అందిస్తున్నానే తప్పా ప్రొటోకాల్‌ను ఎక్కడా విస్మరించలేదన్నారు.


యుటిఎఫ్ క్రీడా పోటీల పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

8న యుటిఎఫ్ స్వర్ణోత్సవ క్రీడా పోటీలు

ప్రజాశక్తి-మడకశిర

యుటిఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా ఈ నెల 8వ తేదీ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇండోర్ స్టేడియంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల(పురుషులు)కు వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ నాయకులు తెలిపారు. ఈ మేరకు సోమవారం యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.భూతన్న ఇండోర్ స్టేడియంను సందర్శించి క్రీడా పోటీల పోస్టర్‌ను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ వాలీబాల్, బాస్కెట్‌బాల్, షటిల్ బ్యాడ్మింటన్(సింగిల్, డబుల్), క్యారమ్స్, 100, 200 మీటర్స్ రన్నింగ్, 400 మీటర్స్ వాకింగ్, షాట్‌పుట్, జావెలిన్ త్రో, తదితర పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులు మాలింగప్ప-9398207145, జోగప్ప-9676059442 నెంబర్లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. టోర్నమెంట్ కన్వీనర్లుగా కె.భూతన్న, జిల్లా కార్యదర్శులు తాహిర్‌వలి, సి.హరికృష్ణ వ్యవహరిస్తారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ముడ్ల గియ్యప్ప, సుదర్శన్, కదిరన్న, వేదాచలం నాగేంద్ర, నవీన్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి : ఎపిటిఎఫ్

ప్రజాశక్తి-పెనుకొండ

ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎపిటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ 'విద్రోహ చీకటి దినం'గా అభివర్ణిస్తూ స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఎపిటిఎఫ్ స్టేట్ కౌన్సిలర్ కె.మల్లికార్జున ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మల్లికార్జున, జవ్వాజి నాగరాజు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం తప్ప ఏ ఇతర ప్రత్యామ్నాయ విధానాలు ఆమోదయోగ్యం కాదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యా యుల 20 ఏళ్ల కోరికను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రాథమిక విద్యకు గొడ్డలి పెట్టు అయిన జీవో 117ను రద్దు చేయాలన్నారు. అనంతరం తహాశీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మూడు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు, చంద్రమౌళి, సంజీవరాయుడు, చంద్ర, గోపాల్, శివన్న, శ్రీనివాసులు, రంగేష్‌కుమార్, రామాంజనేయులు, వెంకటేష్, మల్లికార్జున, అమీర్‌వలి, దస్తగిరి, సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, మధు, రాయుడు, ఆనంద్, గణేష్, ఉలవల నాగరాజు, రఘు, ఉపేంద్ర, నాగరాజు, ఓబులేసు, శీన, రామకృష్ణ, ఎంకె.శ్రీనివాసులు, రఘునందన్, సంజీవ, మల్లికార్జున, బాబు, జగన్, తదితరులు పాల్గొన్నారు.

80 శాతం సబ్సిడీపై ఉలవ విత్తనాలు

మడకశిర : ప్రభుత్వం 80 శాతం సబ్సిడీపై ఉలవ విత్తనాలు అందిస్తుందని అవసరమైన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎఒ తిమ్మప్ప సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 10 కిలోల బ్యాగు పూర్తి ధర రూ. 870 కాగా సబ్సిడీ రూ. 696 పోనూ రైతు రూ. 174 చెల్లించాల్సి ఉంటుందన్నారు.

ఘనంగా శ్రీకృష్ణుని విగ్రహ ఊరేగింపు

గోరంట్ల రూరల్ : శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పట్టణంలో గత నెల 26వ తేదీ శ్రీకృష్ణుడు విగ్రహాన్ని ప్రతిష్టాపన చేశారు. విగ్రహ ప్రతిష్టాపన చేసి 8 రోజులు కావడంతో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన రథంలో కొలువుదీర్చి స్థానిక బస్టాండ్ నుంచి కదిరి రోడ్డు వరకూ భక్తజన సందోమం మధ్య ఊరేగించారు. కార్యక్రమంలో ఉత్సవ సభ్యులు వేణుగోపాల్, ఆదెప్పశ్రేష్ఠి, మోహన్, సతీష్, నాగరాజు, రమేష్, రాఘవేంద్ర, మహమ్మద్‌అలీ, శివకుమార్, గంగాధరప్ప, బాలు పాల్గొన్నారు.


శ్రీకృష్ణుడు విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

మొక్కలు విరివిగా పెంచాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మడకశిర

గ్రామీణ ప్రాంతాల్లో మొక్కలు విరివిగా పెంచాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పిలుపునిచ్చారు. 'ఉపాధి హామీ'లో భాగంగా సోమవారం మండలంలోని ఆర్.అనంతపురం గ్రామం వద్ద చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి హామీలో మొక్కల పెంపకానికి ఎక్కువగా అవకాశం కల్పించాలని తెలిపారు. అనంతరం డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వారి వెంట మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నరేష్ కన్న, నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు దినేష్, రంగప్ప, కల్లుమర్రి సర్పంచి నాగరాజు, లోకేష్, రామంజి, మారన్న, ఉన్నారు. మండలంలోని బుల్లసముద్రం, ఆర్. అనంతపురం గ్రామాలకు చెందిన వైసిపి, కాంగ్రెస్ పార్టీల నుంచి సుమారు వంద కుటుంబాలు ఎమ్మెల్యే రాజు, గుండుమల తిప్పేస్వామి సమక్షంలో టిడిపిలో చేరారు.


బాలికను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రాజు, గుండుమల తిప్పేస్వామి


రేకులకుంటలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే రాజు, గుండుమల తిప్పేస్వామి

గత పాలకుల నిర్లక్ష్యం వల్లే డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఎమ్మెల్యే రాజు విమర్శించారు. ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి మండలంలోని రేకులకుంట గ్రామంలో పర్యటించారు. డ్రెయినేజీ అస్తవ్యస్తంగా ఉండి మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండడం గమనించి గత ప్రభుత్వ పాలనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కాలనీలో డ్రెయినేజీ వ్యవస్థను సరి చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

టిడిపి కార్యకర్త కుమార్తెకు రూ. 20వేలు సాయం

మండల పరిధిలోని రేకులకుంట గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త అంజప్ప కుమార్తె మౌనిక ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడింది. ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుంది. విషయం తెలుసుకున్న మౌనికను ఎమ్మెల్యే రాజు పరామర్శించి వైద్య ఖర్చులకు రూ. 20వేలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, కల్లుమర్రి సర్పంచి నాగరాజు, నాయకులు కన్నా, లోకేష్, రాము, తదితరులు ఉన్నారు.

బుల్లసముద్రంలో త్వరలో సోలార్ పార్క్ ఏర్పాటు : ఎమ్మెల్యే

మడకశిర రూరల్ : మండలంలోని బుల్లసముద్రం పంచాయతీ పరిధిలో త్వరలో సోలార్ పార్క్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. బుల్లసముద్రం గ్రామంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. జనసైనికులు రక్తదానం చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం గ్రామానికి చెందిన శివకుమార్, నరసింహమూర్తి, ఆదినారాయణ, నంజుండప్ప, సన్న సిద్ధప్ప, శివన్న, హనుమంతు, ఓబులేసు తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో టిడిపిలో చేరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, గణేష్, దాసిరెడ్డి, నాగరాజు, కన్నా, జయపాల్, బిజెపి చంద్రశేఖర్, జన సైనికులు నాగభూషణ్, నాగార్జున, హరి, సుధాకర్, తదితరులు ఉన్నారు.


టిడిపిలో చేరిన వారికి కండువా వేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, గుండుమల తిప్పేస్వామి


ఫొటో : గురుకుల పాఠశాలకు వంట సామగ్రి అందజేస్తున్న దాతలు

గురుకుల పాఠశాలకు వంట సామగ్రి వితరణ

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

రామగిరి మండలంలోని నసనకోట గ్రామంలో ఉన్న ఎంజెపి బాలికల గురుకుల పాఠశాలకు సోమవారం అనంతపురం రూరల్ మండల టిడిపి కన్వీనర్ జింకా సూర్యనారాయణ రూ. 50వేల విలువ చేసే వంట సామగ్రి అందజేశారు. వెంకటాపురం గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీత క్యాంప్ కార్యాలయంలో వంట సామగ్రిని ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ చేతుల మీదుగా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రామ్మూర్తినాయుడు, వేణుగోపాల్, బాలాజీ, మురళి, రఘు పాల్గొన్నారు.

ప్రజాశక్తి వార్తకు స్పందన

డ్రెయినేజీలో పూడిక తొలగింపు

గోరంట్ల : మండలంలోని బూదిలి గ్రామంలో ఎట్టకేలకు పంచాయతీ అధికారులు డ్రెయినేజీ కాలువను శుభ్రం చేయించారు. గత శనివారం ప్రజాశక్తి దినపత్రికలో 'రోడ్డుపై మురుగు.. రోగాల బారిన ప్రజలు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన పంచాయతీ అధికారులు సోమవారం బూదిలి గ్రామంలో పర్యటించి డ్రెయినేజీ కాలువలలో పేరుకుపోయిన చెత్త, చెదారం తీయించి సజావుగా నీరు పారేలా చర్యలు తీసుకున్నారు.


బూదిలిలో డ్రెయినేజీ కాలువను శుభ్రం చేయించిన అధికారులు

డెంగీ బాధిత చిన్నారికి చేయూత

అగళి : మండలంలోని ఇనగలూరు గ్రామానికి చెందిన కేతప్ప కుమారుడు విజయ్ డెంగీ జ్వరంతో కర్నాటకలోని తుమకూరులో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలియడంతో ఎస్‌బిఐలో పని చేస్తున్న బొమ్మరసనహల్లి గ్రామవాసి మంజునాథ్ ఆసుపత్రికి వెళ్లి బాలుడు విజయ్‌ను పరామర్శించి రూ. 5వేలు అందజేశారు. అలాగే సొంత కారులో బాలుడిని ఆసుపత్రి నుంచి స్వగ్రామం ఇనగలూరులో ఇంటికి చేర్చారు.


బాలుడి వైద్య ఖర్చులకు ఆర్థికసాయం అందజేస్తున్న మంజునాథ్

రాష్ట్రాభివృద్ధికి జనసేనాని కృషి :చిలకం

ప్రజాశక్తి - బత్తలపల్లి

రాష్ట్రాభివృద్ధికి జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ విశేష కృషి చేస్తున్నారని ఆ పార్టీ ధర్మవరం ఇన్‌ఛార్జి చిలకం మధుసూదనరెడ్డి తెలిపారు. నేటి సమాజంలో వాతావరణం కాలుష్యంతో నిండిపోయిందని, కాలుష్యాన్ని నియంత్రించాలన్న, పర్యావరణాన్ని కాపాడాలన్నా విరివిగా మొక్కలు పెంచాలని జనసేన చిలకం పిలుపునిచ్చారు. సోమవారం బత్తలపల్లిలో జనసేన మండల కన్వీనర్ పురంశెట్టి పూలరవి ఆధ్వర్యంలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకం కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. అనంతరం బత్తలపల్లిలోని బాలికల ఉన్నత పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల జనసేన కన్వీనర్ పురంశెట్టి రవి, రాజారెడ్డి, పూలమండి వెంకటస్వామి, నరేంద్రకుమార్ రాయల్ పాల్గొన్నారు.

కొత్తచెరువు : రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. కొత్తచెరువులోని నాలుగు రోడ్ల కూడలిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు అన్నదాన ం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శివప్రసాద్, పార్టీ నాయకులు గాజుల నాగేంద్ర, నరేంద్ర భూపతి, తల్లప్ప, శేఖర, మాజీ జడ్పిటిసి లక్ష్మీనారాయణ ,టిడిపి నాయకులు రమేష్ ,లక్ష్మీనారాయణ, శ్రీనాథ, శంకర, నాగేంద్ర, గాజుల చంద్రమోహన్, లోచర్ల పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు పి.లోకేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు హాజరయ్యారు. సెంటర్ స్కూల్, నగర పంచాయతీ కార్యాలయంలో మొక్కలు నాటారు. అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డొక్కా సీతమ్మ పేరుతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అనిల్‌కుమార్, ప్రసాద్, రమేష్, శ్రీదేవి, బాబా ఫక్రుద్దీన్, సిసింద్రీ, హరీష్, జగదీష్, లోకేష్, రవితేజ, అనిల్, సురేష్, నాగభూషణ, రమేష్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

పెనుకొండ టౌన్ : పట్టణంలోని హిందూపురం ఎంపి కార్యాలయంలో ఎంపి బికె.పార్థసారధి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు లోకేష్, రమేష్, హరీష్‌కుమార్, వెంకీ, ప్రవీణ్, అనిల్‌కుమార్, టిడిపి నాయకులు నాయుడు, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : మండల జనసేన నాయకులు గంగాధర్, వీర మహిళ సుమిత్ర దంపతుల ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ స్ఫూర్తితో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జనసైనికులు కేక్ కట్ చేసి పంచి పెట్టారు. పెద్దమ్మ గుడి వద్ద ఉన్న డివైడర్లపై మొక్కలు నాటారు. కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హిందూపురం పార్లమెంట్


డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న చిలకం

టిడిపి కార్యదర్శి నీరుగంటి చంద్ర, టౌన్ కన్వీనర్ వడ్డే సూరి హాజరయ్యారు. కార్యక్రమంలో జబివుల్లా, ఉపాధ్యక్షులు కొల్లప్ప, మహబూబ్ బాషా, ప్రధాన కార్యదర్శులు కాశిం, శ్రీనివాసరెడ్డి, నరసింహమూర్తి, రవి, పాల్గొన్నారు.

లేపాక్షి : జనసేన మండల కన్వీనర్ బాలాజీగౌడ్, మండల నాయకులు లోకేష్ ఆధ్వర్యంలో స్థానిక ఓరియంటల్ హైస్కూల్‌లో మొక్కలు నాటారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హిందూపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆకుల ఉమేష్ హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు నటేష్, నరేష్‌బాబు, అనిల్, నరేష్, నటరాజ్, మల్లికార్జున, గణేష్, పవన్, గోపి, చంద్రశేఖర్, మనోజ్, సురేష్‌బాబు, సూరి, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సాయికుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

బుక్కపట్నం : స్థానిక తేరు కూడలిలో పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. అన్నదానం చేశారు. మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

అమడగూరు : జనసేన నాయకుడు కమ్మల నరేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. మొక్కలు నాటారు. కార్యక్రమంలో భాస్కర్, సిద్ధు, గోపాల్, ఉత్తప్ప, కమ్మల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : జనసేనపార్టీ ఇన్‌ఛార్జి భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని మాధవ గురుకులంలో కేక్ కట్ చేశారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద మొక్కలు నాటారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హాజరయ్యారు. పట్టణంలోని జీవిమాను సర్కిల్ వద్ద జనసేన నాయకులు బ్లూమాన్ శివశంకర్ అన్నదానం చేశారు. కామన్ మ్యాన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కందికుంట ప్రారంభించారు. కార్యక్రమంలో కామన్ మ్యాన్ ఫెడరేషన్ సభ్యులు రాము, మహేష్, లాజీ, లోకేష్, అనురాధ, సభ్యులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : జనసేన పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని తహశీల్దార్ ఆనంద్ కుమార్, ఎస్ఐ మునీర్ అహ్మద్ ప్రారంభించారు. నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఆకుల ఉమేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏపీ రమణ,అగ్గి శ్రీనివాసులు, చిన్నా ప్రవీణ్, కొల్లకుంట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి www.prajasakti.com

అనారోగ్యంతో మాజీ ఎంపీపీ మృతి

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్తచెరువు మండలం మొట్టమొదటి ఎంపిపి పివి చౌదరి (80) అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన సోమవారం మధ్యాహ్నం మతి చెందాడు. ఈయన గతంలో రెండు పర్యాయాలు మండల అధ్యక్షులుగా ఎన్నికై మండలంలోని ప్రజలకు సేవలు అందించారు. పివి. చౌదరి మృతికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన పార్టీకి చేసిన సేవలను కొనియాడారు.

ముదిగుబ్బలో టిడిపి కార్యకర్త....

ముదిగుబ్బ : మండలం కేంద్రంలోని గాజుల వీధిలో నివాసం ఉంటున్న టిడిపి కార్యకర్త మహబూబ్‌బాషా (32) అనారోగ్యంతో సోమవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి తుమ్మల మనోహర్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ అబ్దుల్లా, ఫిరోజ్, చంద్రసేన ,చికెన్ తిరుపాల్, కొలసాని చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ తనిఖీ

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌ను ఎంపిపి గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ సోమవారం తనిఖీ చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నీటి సౌకర్యం పై విద్యార్థులతో అరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మంజునాథ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా సబ్‌యూనిట్ అధికారి చిన్న కుళ్లాయప్ప నాయక్ సూచించారు. ఈ మేరకు ఆయన మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఫీవర్ సర్వే కార్యక్రమాన్ని సోమవారం తనిఖీ చేశారు. మండల పరిధిలోని దిగువపల్లి, కుసుమ వారి పల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న ఫీవర్ సర్వేను పరిశీలించి, వైద్య శిబిరాలను సందర్శించి కార్యక్రమ నిర్వహణను సమీక్షించారు. వైద్య శిబిరానికి హాజరైన ప్రజలకు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ భానుప్రకాష్, డాక్టర్ కమల్ రోహిత్, జిల్లా కేంద్ర ప్రతినిధులు, ఉప మలేరియా అధికారి లక్ష్మీ నాయక్, వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ అధికారి దేవ్లా నాయక్, శశిధర్, పంచాయతీ రాజ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీచర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి - కదిరి టౌన్

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా. స్థానిక ఎస్‌టిఎస్‌ఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో ఫ్రెండ్లీ టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఏడవ రోజు పోటీలను రెడ్డిపల్లి ప్రధానోపాధ్యాయులు జంషీద్, బసవన పల్లి ప్రధానోపాధ్యాయులు రమణ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌లో నల్లమాడ జట్టుపై కదిరి జట్టు విజయం సాధించింది. రెండవ మ్యాచ్లో నల్లచెరువు జట్టుపై ముదిగుబ్బ జట్టు గెలుపొందింది. ప్రతిభా క్రీడాకారులకు ప్రధానోపాధ్యాయులు జంషీద్, రమణారెడ్డి ఉపాధ్యాయ సంఘం నాయకులు సి తాహెర్ వలి, సురేంద్ర, ఆజం భాష, రామ్మోహన, రుద్రమ రెడ్డి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు శ్రీనివాసులు, అశ్వర్థ నారాయణ, గోపాల్, మనోహర, శివరామకృష్ణ, నాగేంద్ర, వెంకట్ నారాయణ, నాగరాజు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నల్లచెరువు

మండల పరిధిలోని దేవరింటిపల్లికి చెందిన జీన్లకుంట వెంకటరమణ (60) సోమవారం గుండెపోటుతో మృతిచెందాడు. కూలి పనులు చేసుకుని కుటుంబాన్ని పోషించే వెంకటరమణ మృతిచెందడంతో ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది. మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - నల్లచెరువు

పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవాలయంలోని శాశ్వత హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. ఈ ఏడాది జులై నుంచి ఇప్పటిదాకా 6,51,226 రుపాయలు ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవీంద్ర రాజు, పుట్టపర్తి సీనియర్ అసిస్టెంట్ డి.రమేష్ , ఆలయ అర్చకులు ఆంజనేయ దాసు, నాగరాజు, సంజీవు, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణంలోని శ్రీ క్షేత్రం కైవారం తాతయ్య సద్గురు యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదానానికి సోమవారం పలువురు దాతలు ప్లేట్లు, బియ్యం బియ్యం వితరణగా అందజేశారు. గోకుల్, స్నేహితులు రూ. 12 వేల విలువ చేసే 101 ప్లేట్లను సేవాసమితి అధ్యక్షులు రవిశంకర్ కు అందజేశారు. అదేవిధంగా ట్రాఫిక్ ఎస్ఐ కళావతి 25 కిలోలు, నారాయణరెడ్డి, నారాయణ రావులు 25 కిలోల వంతున బియ్యాన్ని వితరణగా అందజేశారు. దాతలు తమ వంతు సహకారంగా వితరణ ఇవ్వడం పట్ల సేవా సమితి అధ్యక్షులు రవిశంకర్ కతజ్ఞతలు తెలిపారు. ఇటీవల దారుణ హత్యకు గూరైన విద్యార్థి నాయకులు సంపత్ రాజ్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు డి ఏ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు, వితరణ కర్తలు పాల్గొన్నారు.

మోటార్లు నిలిపేసి సమ్మెకు దిగుతాం : సిఐటియు



విలేకరుల సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

పది రోజులు నుండి వివిధ పద్ధతులలో సత్యసాయి , శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకాల కార్మికులు నిరసనలు వ్యక్తం చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని, సెప్టెంబర్ 5 నుండి సత్య సాయి నీటి పథకం మోటార్లను నిలిపివేసి సమ్మెకు దిగుతామని సిఐటియు నాయకులు, కార్మికులు తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్. వెంకటేష్, జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, శ్రీ సత్యసాయి వాటర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్, శ్రీరామ్ రెడ్డి వాటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి, శ్రీరామ్ రెడ్డి వాటర్ వర్క్స్, సిపిడబ్ల్యుఎస్, ఆర్‌డబ్ల్యుఎస్ స్కీముల్లో పనిచేస్తున్న కార్మికులందరూ ఈనెల 5వ తేదీ అర్ధరాత్రి నుంచి వారు నిర్వహిస్తున్న విధులను బహిష్కరించి తాగునీటి మోటార్లను నిలిపి చేసి సమ్మెలోకి దిగుతున్నారని తెలిపారు. 6 నెలలుగా వివిధ వాటర్ సప్లై లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. 7 నెలల పిఎఫ్, ఇఎస్ఐ కార్మికుల ఖాతాలకు చెల్లించక పోవడం బాధాకరమన్నారు. ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఇ, డిఇకి పలుమార్లు విజ్ఞప్తి చేసిన నిధులు లేవని సమాధానం చెబుతున్నారని విమర్శించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా కలెక్టర్లకు పలుమార్లు వినతిపత్రం ఇచ్చామని ఇంతవరకు ఎలాంటి పురోగతి లేదని వాపోయారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు లో 532 మంది కార్మికులు పనిచేస్తున్నారని, వేతనాలు లేక స్కూల్ పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటి అద్దెలు కట్టలేక, డ్యూటీలకు వెళ్లటానికి పెట్రోల్‌కి కూడా డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపుగా 900 గ్రామాలకు నీటి సరఫరా జరుగుతోందన్నారు. ప్రస్తుతం దాదాపుగా 100 గ్రామాలకు పైగా నీరు వెళ్లడం లేదన్నారు. 2019 సంవత్సరం వరకు ఎల్ అండ్‌టి కంపెనీ నిర్వహణలో ఈ ప్రాజెక్టుకు రూ.2.30 కోట్లగా ఉన్న బడ్జెట్‌ను ఒక్కసారిగా రూ. 1.20 కోట్లకు తగ్గించారని విమర్శించారు. గ్రామాల సంఖ్య, నీటి వినియోగదారుల సంఖ్య పెరిగిందని. అలాంటప్పుడు ఉద్యోగుల సంఖ్య తగ్గించాలని అధికారులు ఆలోచించడం బాధాకరమని అన్నారు. అంతేకాక మెయింటెనెన్స్‌కి నిధులు లేక పైప్‌లైన్ మరమ్మతులు కానీ కాలిపోయిన మోటార్లు కానీ రిపేరి చేయించలేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు మనుగడను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కార్మికులకు వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి విద్యార్థులు 42వ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ – 2024 పోటీలలో ప్రతిభను కనబరిచారు. సెప్టెంబర్ 1న ఒంగోలులోనిమహాలక్ష్మి కళ్యాణ మండపంలో జరిగిన 42 వ ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్ – 2024 పోటీలు మాస్టర్ మోహనరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కరాటే పోటీలలో సుమారు 500 వందల మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలకు ముఖ్య అతిధులుగా ఒంగోలు శాసన సభ్యులు దామాచర్ల జనార్ధన్ రావు, గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి హాజరై క్రీడాకారులకు అభినందనలు తెలియజేసారు. ఈ కరాటే పోటీలలో కదిరి విద్యార్థులు కటా, కుమితే విభాగలలో తమ ప్రతిభను కనుపరిచారు. కదిరి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని రోషిని బంగారు పతకాన్ని, జైన్ పాఠశాల విద్యార్థులు రబ్బాన్, రేహన్ ఒక రజత పతకాన్ని, 3 కాంస్య పతకాలను, శ్రీ శాంతి నికేతన్ పాఠశాల విద్యార్థులు మహమ్మద్ కైఫ్,రిదా ముస్కాన్ 2 బంగారు పతకాలు, 1 రజిత పతకం, 1 కాంస్య పతకాన్ని సాధించారు. అలాగే నారాయణ స్కూల్ విద్యార్థిని జశ్విత బంగారు పతకాన్ని, ఖాద్రి స్కూల్ విద్యార్థిని వైష్ణవి రజిత పతకాన్ని, దీక్ష స్కూల్ విద్యార్థిని కృష్ణ కీర్తి బంగారు పతకాన్ని, సెయింట్ థామస్ స్కూల్ విద్యార్థి మొహమ్మద్ ఫహీమ్ రజిత పతకాన్ని, కుమితే విభాగంలో సబాఖానం బంగారు పతకాన్ని సాధించారు. విజేతలకు, మాస్టర్ షాకీర్‌కు ఒంగోలు, గిద్దలూరు శాసన సభ్యుల చేతుల మీదుగా మెమొంటోలు అందజేశారు.



సర్టిఫికెట్లు చూపుతున్న విద్యార్థులు



ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

వైద్యుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి

ప్రజాశక్తి - కదిరి టౌన్

ప్రజల ప్రాణాలు కాపాడే వైద్యులకే నేడు రక్షణ కరువైందని వైద్యుల కోసం ప్రభుత్వాలు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ మదన కుమార్ అన్నారు. వైద్యులపై జరుగుతున్న అఘాయిత్యాలు, దాడులను ఎత్తిచూపుతూ వాటిని వ్యతిరేకిస్తూ వైద్యుల కోసం ప్రజాశక్తి తీసుకొచ్చిన ప్రత్యేక సంచికను సోమవారం పట్టణంలోని కోర్ట్ రోడ్లో ఉన్న రిషిత హాస్పిటల్‌లో ప్రజా సంఘాల నాయకులతో కలిసి డాక్టర్ మదన కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మదనకుమార్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడం కోసం వైద్యులు నిరంతరం శ్రమిస్తారని అటువంటి వైద్యులపై కొందరు దాడులు చేయడం, అఘాయిత్యాలకు పాల్పడడం శోచనీయమని అన్నారు. దేశంలో ఇటీవల మహిళలపై వైద్యుల పై దాడులు జరుగుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్లే దాడులు అధికమయ్యాయని విమర్శించారు. వైద్యులపై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు ప్రత్యేక రక్షణ చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబ్జాన్, సిఐటియు నాయకులు ముస్తాక్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రహదారి సమస్యను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్త చెరువులోని రైల్వే స్టేషన్ అవతల ఉన్న భూములలో పంటలు సాగు చేసిన రైతులు అక్కడికి వెళ్లాలంటే రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఈ సమస్యను పరిష్కరించాలని పలువురు రైతులు కోరారు. ఈ మేరకు రైతులు కాంట్రాక్టు లక్ష్మీనారాయణ, రఘుపతి, నమస్తే హరి తదితరులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ నాగరాజుకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయకముందు పొలాల్లోకి వెళ్ళడానికి రహదారి ఉండేదని రైల్వే అధికారులు అక్కడ దారి వదలకుండా రైల్వే లైన్ ను ఏర్పాటు చేశారని అన్నారు కొన్ని సంవత్సరాలు పెనుగొండ రహదారి నుండి దారిని ఏర్పాటు చేశారని రైల్వే అండర్ బ్రిడ్జి పడడంతో ఆ దారిని కూడా రైల్వే అధికారులు మూసివేశారని చెప్పారు. ఇప్పుడు పంట పొలాల వద్దకు వెళ్లాలంటే రహదారి లేక పంటలు సాగుచేసుకోవటానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వారు కోరారు. ఈ

సర్దుబాటు నుంచి మినహాయింపు ఇవ్వాలి

ప్రజాశక్తి - కొత్తచెరువు



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఉపాధ్యాయుల సర్దుబాటులో భాగంగా 1998, 2008 ఎంటిఎస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా కార్యదర్శులు లక్ష్మీనారాయణ, నరేష్ కుమార్ కోరారు. ఈ మేరకు వారు సోమవారం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్ ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే తక్కువ జీతంతో పనిచేస్తున్న ఈ ఉపాధ్యాయులను సర్దుబాటులో రెండుసార్లు బదిలీ చేయడం అన్యాయమన్నారు. వారి యొక్క పరిస్థితులను గమనించి సర్దుబాటులో మినహాయింపు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు బాబు, పెద్దన్న, రవీంద్రనాథ్, రవీందర్ రెడ్డి, కిష్టప్ప, సాలప్ప తదితరులు పాల్గొన్నారు.

కార్మికురాలిని విధుల్లోకి తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

కొత్తచెరువు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వీపరుగా మూడేళ్లుగా పనిచేస్తున్న లక్ష్మీదేవిని అన్యాయంగా తొలగించడం సరికాదని ఆమెను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం బాధితురాలితో కలిసి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్‌కు వినతి పత్రం సమర్పించారు. అంతకుముందు కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ ఒత్తిడి వల్ల ఆసుపత్రి వర్గాలు స్వీపరును తొలగిస్తున్నట్లు చెప్పడం సమంజసం కాదన్నారు. గత నాలుగు నెలలుగా బకాయి వేతనాలు, పిఎఫ్ అని చెప్పి వేతనంలో కోత విధించారన్నారు. ఇంతవరకు పిఎఫ్ కటింగ్ జరిగితే పిఎఫ్ నెంబర్ తమకు ఇంతవరకు తెలియదని చెబుతుంటే అధికారులు కార్మికుల పట్ల బాధ్యత లేదా అని ప్రశ్నించారు. రెన్యువల్ సమయం ఇంకా ఉన్నా తొలగిస్తున్నామని పనినుంచి వెళ్లిపోవాలని చెప్పడం దారుణం అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే విధులలోకి తీసుకోవాలని లేదంటే కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చిన్న వెంకటేష్, పవన్ కుమార్, బాధితురాలు లక్ష్మీదేవి, సాకమ్మ, పెద్దక్క, పార్వతి, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

అదనపు ఎస్పీగా బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎఎస్పీ

శ్రీ సత్య సాయి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా ఆర్ల శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎస్పీ చాంబర్లో జిల్లా ఎస్పీ వి.రత్నను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం పలువురు పోలీసు అధికారులు పూల బొకేలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అప్పుడే రజకులకు రక్షణ ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాపనపల్లి శివప్ప అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక సాయి ఆరామంలో శివప్ప ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రజక సంఘం నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని 50 ఏళ్లకే రజకులకు పెన్షన్ వర్తింప చేయాలని, రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, విరివిగా దోబీ ఘాట్లు నిర్మించాలని కోరారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బురుగుల నాగరాజు, నాయకులు నారాయణ, క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని ఎస్పీకి ఉపాధ్యాయుల వినతి

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

గోరంట్ల పట్టణంలో గతంలో ఇంటి స్థలం కొనుగోలు చేయగా అందులో తమకు తెలియకుండా రోడ్డు వేశారని, న్యాయం చేయాలని కోరుతూ సోమవారం పుట్టపర్తిలో ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా ఎస్పీ వి.రత్నకు వినతి పత్రం ఇచ్చారు. బాధిత ఉపాధ్యాయులు తెలిపిన వివరాలు.. గోరంట్లలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులు పి.మురళి, రంగారెడ్డి, ఎం.శ్రీనివాసులు 2011వ సంవత్సరంలో కమ్మ చలపతి పొలంలో 17 సెంట్లు కొనుగోలు చేశారు. 2022లో ఆ ఉపాధ్యాయులు గ్రామంలో లేని సమయంలో కమ్మ చలపతి వారి స్థలంలో తారు రోడ్డు వేశారు. ఈ విషయం తెలిసి ఆ ముగ్గురూ ఆ స్థలం విక్రయించిన చలపతి వద్దకు వెళ్లి ప్రశించగా మీకు మరో చోట స్థలం ఇస్తానని నమ్మబలికారు. అయితే రెండేళ్లు గడుస్తున్నా స్థలం చూపించకుండా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఎస్పీకి విన్నవించారు. స్పందించిన ఎస్పీ వెంటనే గోరంట్ల పోలీస్‌స్టేషన్‌లో కలవాలని వారికి సూచించారు.

లోక్ అదాలత్‌కు బ్యాంకర్లు సహకరించాలి

ప్రజాశక్తి-హిందూపురం

ఈ నెల 14వ తేదీన నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్‌కు బ్యాంకర్లు, న్యాయవాదులు సహకరించాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ కోరారు. సోమవారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో బ్యాంకర్లు, న్యాయవాదులతో అదనపు జిల్లా జడ్జి సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జి లలితా లక్ష్మి లతో కలిసి కంపల్లె శైలజ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ బ్యాంకుల్లో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న రుణాల రికవరీకి సంబంధించి బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదే విధంగా ఆయా బ్యాంకుల పరిధిలో రాజీ కాదగిన కేసులను లోక్ అదాలత్‌కు సిఫార్సులు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సుకుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ఏజీపీ శ్రీనివాస్ రెడ్డి లతో పాటు వివిధ బ్యాంకుల మేనేజర్లు, న్యాయవాదులు, ఫీల్డ్ అధికారులు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీస్ క్యాంటీన్‌ను పరిశీలించిన ఎస్పీ

పుట్టపర్తి రూరల్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీస్ క్యాంటీన్‌ను ఎస్పీ వి.రత్న సోమవారం తనిఖీ చేశారు వండిన వంటలను పరిశీలించారు. పోలీస్ సిబ్బందితోపాటు వివిధ సమస్యలపై జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చే ప్రజల కోసం జిల్లా పోలీస్ కార్యాలయంలో భోజనం క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ప్రతిరోజు ఉదయం అల్పాహారంతో పాటు భోజనాన్ని క్యాంటీన్ ద్వారా అందిస్తుంటారు. అయితే ఇందులో ఏమేమి పదార్థాలు వండుతున్నారు. సిబ్బందికి ,ప్రజలకు ఎటువంటి నాణ్యత కూడిన అల్పాహారం, భోజనాన్ని అందిస్తున్నారన్న విషయాలను క్యాంటీన్ సిబ్బంది ద్వారా ఎస్పీ ఆరాతీశారు.

ఫ్లోర్ బాల్ పోటీల్లో ఉమ్మడి అనంత జట్టు సత్తా

బుక్కపట్నం: రాష్ట్రస్థాయి ఫ్లోర్ బాల్ పోటీలో ఉమ్మడి అనంతపురం బాల బాలికల జట్టు తమ సత్తా చాటి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచిందని ఫ్లోర్ బాల్స్ జిల్లా సెక్రెటరీ మనోహర్ రెడ్డి తెలిపారు. ఆది, సోమవారాలలో నరసరావుపేటలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో రాష్ట్రస్థాయి 18వ ఫ్లోర్ బాల్ నిర్వహించారని తెలిపారు. పోటీలలో జిల్లా స్థాయి బాల బాలికల జట్టు అండర్ 14, 19 విభాగాలలో సత్తా చాటిందన్నారు. రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిందని తెలిపారు. రెండో స్థానంలో నిలిచిన బాలబాలికల జట్టును జిల్లా సెక్రెటరీ పూల ప్రసాద్, ట్రెజరర్ ప్రసన్నకుమార్, పీడీలు స్వర్ణకుమారి, అశ్విని , తదితరులు అభినందించారు.

పాలిటెక్నిక్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ప్రతిభ

ప్రజాశక్తి-హిందూపురం



జయలక్ష్మి



షహిస్తా ఫిర్దోస్

స్థానిక మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం విడుదలైన డి.ఫార్మసీ విభాగపు ప్రథమ సంవత్సర పరీక్షా ఫలితాలలో కళాశాల విద్యార్థిని పి. జయలక్ష్మి వెయ్యి మార్కులకు 985 మార్కులు, ఎస్ షాహిస్తా ఫిర్దోస్ 975 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ యన్ హరీష్ బాబు సోమవారం తెలిపారు. అలాగే కళాశాలకు చెందిన 45 మంది విద్యార్థులలో 17 మంది విద్యార్థులు 90 శాతం పైగా మార్కులతో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వారి తల్లితండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

వైఎస్ఆర్ పాలన మరువలేనిది



వైఎస్ఆర్ విగ్రహం వద్ద నాయకుల నివాళి

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని మాజీ మంత్రి శంకర నారాయణ కార్యాలయం వద్ద వైఎస్ చిత్రపటానికి శంకరనారాయణ పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు నాగలూరు బాబు, నారాయణరెడ్డి, ఎంపిపిలు గీతారామ్మోహన్‌రెడ్డి, గంగమ్మ వెంకటరత్నం, చంద్రశేఖర్, నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఉమర్ ఫరూక్, గోరంట్ల సర్పంచి సరోజ నాగేనాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక మడకశిర రోడ్డులో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి నాయకులు పొగాకు రామచంద్ర, సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నగర పంచాయతీ వైస్ ఛైర్‌పర్సన్ సునీల్, టౌన్ కన్వీనర్ నరసింహా, కౌన్సిలర్లు బోయ బాబు, గణేష్, యాసిన్, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అగళి : వైసిపి మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, మాజీ కన్వీనర్ మహేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప హాజరై వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మడకశిర రూరల్ : పట్టణంలో నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి ఈరలక్కప్ప, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎడిసిసి బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షులు ఆనంద రంగారెడ్డి, మండల్ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్ రాజశేఖర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

లేపాక్షి : వైసిపి మండల కన్వీనర్ నారాయణస్వామి, జడ్పీటీసీ బాణాల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు అంజనరెడ్డి, లీలావతి, సర్పంచి ఆదినారాయణ, మంజునాథ్, ఎంపిటిసి ప్రభాకర్, సీనియర్ నాయకులు చలపతి, నారాయణస్వామి, శ్రీరామరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాయనపల్లి తిప్పన్న, గంగప్ప, ప్రభాకర్, మాధవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, గోపాలరెడ్డి, బాలు, నిస్సార్, ఇర్ఫాన్, రవి, సుధ పాల్గొన్నారు.

కొత్తచెరువు : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలను వైసీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలి లోనే వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భర్త రెడ్డప్ప రెడ్డి, సర్పంచి భర్త నాగరాజు, వైసిపి నాయకులు వాల్మీకి శంకర్, దాల్మిల్ సూరి, శ్యాంసుందర్ రెడ్డి, మటన్ శంకర్, అంగడి సత్తి, రమణారెడ్డి, ముద్దుల భాస్కర్ ,పూజారి పెద్దన్న, నారాయణ ,ఎల్లప్ప, గిరిబాబు, సుబ్బారావు, బళ్లారి బాబు, అసత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఆపార్టీ మాజీ మండలకన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ఉపాధ్యక్షులు కోటి సురేష్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. బత్తలపల్లి కూడలిలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, మాతంగి రామాంజనేయులు, దాదా, బండి నాగభూషణ, యెగాచారి తదితరులు పాల్గొన్నారు

బుక్కపట్నం : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా స్థానిక వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రిటైర్డ్ డిఇ రాజం రెడ్డి భాస్కర్ రెడ్డి, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, సర్పంచి నాగలక్ష్మి రాజు, కన్వీనర్ సుధాకర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద వైఎస్ఆర్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. వైఎస్ఆర్, డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోకదిరి మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా, నియోజకవర్గ ఇన్‌ఛార్జి మక్బూల్ బాషా, పీసీసీ సభ్యులు పూల శ్రీనివాసులు రెడ్డి, ఎస్ఎండి ఇస్మాయిల్, వైసీపీ మండల కన్వీనర్ జి రవీంద్రారెడ్డి మాజీ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపిపి గంగోజమ్మ పాల్గొన్నారు.

ఓబుళదేవర చెరువు : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని స్థానిక వైఎస్ఆర్ సర్కిల్‌లో నిర్వహించారు. కొండకమర్లలో వైఎస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర రెడ్డి,పర్వీన్ శామీర్ భాష, శ్రీనివాస్ రెడ్డి ,కోళ్లకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను కదిరిలో సోమవారం నిర్వహించారు. వైసీపీ ఇన్‌ఛార్జి మక్బూల్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, న్యాయవాది మహమ్మద్ ఫైజుల్ల వైసీపీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

హిందూపురం :మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు సోమవారం పట్టణంలో వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి కార్యాలయంలో, బస్టాండ్‌లో ఇన్ చార్జ్ దీపిక, మిట్టమీదపల్లి వద్ద మధుమతిల ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా కొండూరు వేణుగోపాల్ రెడ్డి ఆద్వర్యంలో కోల్డ్ స్టోరేజ్ లో వైఎస్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జయప్ప, షాజియా, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు ఇంచార్జ్ లు, కన్వీనర్లు, సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. హిమని కోల్డ్ స్టోరేజ్ వద్దా జరిగిన కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామి రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మద్దనూరు జయప్ప, ఆడిటర్ నాగేంద్ర, షాజియా, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.